epaper : tmedia.net.in

GSTIN-NO:36FDKPS1308P1ZX , Regd. No. 100/20

# టీ-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : ఆదివారం - డిసెంబర్ 03- 2023 - పేజీలు - 3

## చిట్టగాంగ్‌లో 5.6 తీవ్రతతో భారీ భూకంపం..

### - ఢాకాలో ప్రకంపణలు




**టీ మీడియా, డిసెంబర్ 2, ఢాకా:** బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్‌లో భారీ భూకంపం వచ్చింది. శనివారం ఉదయం 9.41 గంటలకు చిట్టగాంగ్‌లోని రామ్‌గంజ్‌లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.6గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 55 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. రామ్‌గంజ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. నిమిషాల వ్యవధిలో చిట్టగాంగ్ ప్రావిన్స్‌లోని లక్ష్మీపూర్, చాంద్‌పూర్, కొమిల్లాలో భూమి కంపించిందని పేర్కొంది. అదేవిధంగా రాజ్‌షాహి, సిల్హెట్, ఢాకా, నౌవాఖలి, కుష్టియాలో కూడా ప్రకంపణలు చోటుచేసుకున్నాయని చెప్పింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. అయితే 5.5 తీవ్రతతో భూమి కంపించిందని యూరోపియన్ మెడిటేరియన్ సీస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. రామ్‌గంజ్‌తోపాటు లక్ష్మీపూర్, చిట్టగాంగ్‌లో కూడా భూమి కపించిందని వెల్లడించింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది.

# సైలెన్స్ మూడ్‌లో... తెలంగాణ

### -ఏ పార్టీ అధికారం పై నెలకొన్న ఉత్కంఠ



టీ మీడియా, డిసెంబర్ 2 , హైదరాబాద్ : పిన్ డ్రాప్ సైలెన్స్ ఎస్ స్టేట్‌లో ప్రజెంట్ నెలకొన్న సిట్యువేషన్ ఇది.బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్‌ను అందుకుంటుందో తెలియడం లేదు. ముచ్చటగా మూడో సారి గులాబి జెండా ఎగురుతుందా? లేక కాంగ్రెస్ హిస్టరీని రిపీట్ చేస్తూ తిరిగి అధికారంలోకి వస్తుందా? అన్న ఉత్కంఠ నెలకొంది. దీంతో రెండు పార్టీలకు చెందిన నేతలు ప్రస్తుతం మౌనం పాటిస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు కూడా అటూ ఇటుగా వస్తుండటంతో ఈ రెండు పార్టీలకు చెందిన నేతలు ఏం మాట్లాడలేని పరిస్థితి కనిపిస్తోంది.నిన్న ఎన్నికలు ముగియగనే మెజార్టీ సర్వే సంస్థలు కాంగ్రెస్ పార్టీ వైపే నిలిచాయి. కాంగ్రెస్‌కు 50 సీట్లకు పైనే వస్తాయని తెలిపాయి. అయితే మరికొన్ని సంస్థలు మాత్రం మూడో సారి కూడా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో ఏ పార్టీ అధికారంలో వస్తుందన్నది ఎవ్వరూ స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు. ఓటరు దేవుడు ఏ పార్టీ వైపు మొగ్గు చూపాడో ఫలితాలు విడదలైతేగాని చెప్పలేని పరిస్థితి నెలకొంది.ఇటు గాంధీ భవన్, అటు తెలంగాణ భవన్ ఈ రెండు పార్టీ ఆఫీసుల్లో ప్రస్తుతం నిశబ్ధవాతావరణం కనిపిస్తోంది. ఎప్పుడు సందడిగా ఉండే ఈ రెండు పార్టీ ఆఫీసుల్లో.. నేతలు ప్రస్తుతం ఎన్ని సీట్లు సాధిస్తామన్న దానిపై లెక్కలు వేసుకుంటున్నారు. పక్కాగా వచ్చే సీట్లు ఎన్ని, ఏ నియోజకవర్గంలో పోలింగ్ సరళి ఎలా నడిచిందన్న దానిపై చర్చిస్తున్నారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులకు హైరానా పడొద్దని సూచించారు. ఆగం కావాల్సిన అవసరం లేదని.. 3న సంబరాలు చేసుకుందామన్నారు.ఇటు టీపీసీసీ చీఫ్ కూడా గెలుపుపై కాన్ఫిడెంట్‌గానే కనిపిస్తున్నారు. స్పష్టమైన మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని తేల్చిచెప్పారు. సర్వే సంస్థలు వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్‌ను బట్టి చూస్తే 5 నుంచి 10 స్థానాలే తెలంగాణలో కీలకం కానున్నట్లు తెలుస్తోంది. ఐదు నుంచి 10 సీట్ల తేడాతోనే కాంగ్రెస్,బీఆర్ఎస్‌లలో ఓ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుదన్న అంచనాలు ఉన్నాయి.

## 6,000 మందికి ఆహ్వానాలు

టీ మీడియా, డిసెంబర్ 2 ,అయోధ్య :యావత్తు భారతదేశం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఉత్తర్‌ప్రదేశ్ లోని అయోధ్య లో చేపట్టిన రామ మందిరం ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. జనవరిలో ఈ ఆలయం భక్తులకు



# అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి సిద్ధం.

అందుబాటులోకి రానుంది. పది రోజుల పాటు జరిగే ప్రతిష్ఠ ఉత్సవాలు వచ్చే ఏడాది జనవరి 16న ప్రారంభమవుతాయి. ఆలయ గర్భగుడిలో రాముని విగ్రహ ప్రతిష్ఠను 2024 జనవరి 22 మధ్యాహ్నం 12.45-1.00 గంటల మధ్య నిర్వహించనున్నట్టు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.ఇక ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమానికి మొత్తం 6,000 మంది ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ పోస్టు ద్వారా అందరికీ ఆహ్వానాలు పంపినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పూజారులు, దాతలు సహా దేశంలోని పలువురు రాజకీయ నాయకులు సహా మొత్తం 6,000 మంది అతిథులకు ఆహ్వానాలు పంపినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా ఉన్న పలువురు పూజారులు, సాధువులే కాదు, ప్రధాని మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సహా అగ్ర రాజకీయ నాయకులు కూడా జనవరి 22న జరిగే వేడుకల్లో పాల్గొననున్నారు. అయోధ్య సాధువులు అతిథులను సాదరంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జనవరి 2024లో రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో అఖండ రామాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలను నిర్వహించనుందని వారు వెల్లడించారు. మరోవైపు ఆలయ నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ఏడాది చివరికల్లా పనులు పూర్తయితాయని రామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ ఇప్పటికే తెలిపింది.

-

## కౌంటింగ్ క్రియ ఎలా జరుగుతుందో

**టీ మీడియా, డిసెంబర్ 2 , హైదరాబాద్ :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ ఆదివారం వీడనుంది. నెల రోజులపాటు విస్తృత ప్రచారం చేసిన నాయకుల భవితవ్యం రేపు బయటపడనుంది.. ఆదివారం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవనుంది.. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా మారిన క్రమంలో అధికార బీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌తో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్.. ఎగ్జామ్ పోల్స్ తమకు శుభవార్తను అందిస్తాయని ఆశ భావం వ్యక్తంచేస్తోంది. ఈ ఉత్కంఠ భరితమైన

వెల్లడిస్తారు. ఎన్నికల సంఘం పరిశీలికుడు మాత్రమే కౌంటింగ్ కేంద్రం లోపల ఫోన్


# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం..

పోరుకు సర్వం సిద్ధమైంది. ప్రతి నియోజకవర్గంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. ఇక హైదరాబాదులో 15 నియోజకవర్గాలకు గాను కౌంటింగ్ సెంటర్స్ ను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గంలో లెక్కింపు కోసం 14 చొప్పున టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్ ను ఏర్పాటు చేస్తారు. మొత్తం ఈవీఎంల లెక్కింపు కోసం 1766 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం 131 టేబుళ్లు, ఉంటాయి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్ ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ సహా రాష్ట్రంలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ఎలాంటి ఊరేగింపులు చేయవద్దని ఇప్పటికే పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు..

### ప్రక్రియ ఎలా జరగుతుందంటే..?

ఓట్ల లెక్కింపు నుంచి ఎన్నికల ఫలితాల వెల్లడి వరకు బాధ్యత అంతా రిటర్నింగ్ అధికారి పైనే ఉంటుంది పార్టీ అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు ఎలక్షన్ ఏజెంట్లను లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తారు రిటర్నింగ్ అధికారి. ఒక్కో కౌంటింగ్ కేంద్రంలో 14 మందిని ఉంచకుండా కౌంటింగ్ ఏజెంట్లను అనుమతిస్తారు. ఈవీఎంలు ట్యాంపర్ కాలేదని దాని సీల్ సక్రమంగా ఉందని లెక్కింపు సిబ్బంది కౌంటింగ్ ఏజెంట్లు నిర్ధారించుకుంటారు. ఒకవేళ ఈవీఎంలు సక్రమంగా లేవని భావిస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ప్రతి కౌంటింగ్ టేబుల్ మీద బ్లూ పాయింట్ పెన్ ఫారం 17 సి లోని పార్ట్ 2 పేపర్ ఉంచాలి. కౌంటింగ్ కు ముందు 17 సి ఫారం ఆధారంగా పోలైన ఓట్లు ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లు సమానంగా ఉన్నాయో లేదో సరి చూసుకుంటారు. వాటిని నోట్ చేసుకోవడంతో పాటు వివిధ పార్టీల ఏజెంట్లకు కూడా చూపించి వారి సంతకాలు తీసుకుంటారు. ఆ తర్వాత ఈవీఎంల సీన్లు తొలగించి రిజల్ట్ బటన్ నొక్కుతారు. అప్పుడు ఒక్కో అభ్యర్థికి ఆ ఈవీయంలో ఎన్ని ఓట్లు వచ్చాయో తెలుస్తోంది. ఆ గణాంకాలను నోట్ చేసుకుంటారు.

ఒక్కో రౌండ్ లో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్డుపై రాసి ప్రకటిస్తారు. ఇలా ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సూపర్వైజర్, అసిస్టెంట్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. ఈ లెక్కింపు ప్రక్రియ అంతా పార్టీల ప్రతినిధులు ఏజెంట్ల సమక్షంలోనే కొనసాగుతోంది. రౌండ్ ఫలితాన్ని వారు సంతృప్తి చెందిన తర్వాతే



వినియోగించుకోవడానికి అర్హులు.. మిగిలిన వారు ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదు. ఇలా ఎన్నికల లెక్కింపును వీడియో తీసి వాటిని సీడీలలో భద్రపరుస్తారు. ఈ విధంగా భారీ భద్రత నడుమ కౌంటింగ్ కొనసాగనుంది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఉత్కంఠ ఆదివారం వీడనుంది. నెల రోజులపాటు విస్తృత ప్రచారం చేసిన నాయకుల భవితవ్యం రేపు బయటపడనుంది.. ఆదివారం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలవనుంది.. ఇందుకోసం ఎలక్షన్ కమిషన్ అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠగా మారిన క్రమంలో అధికార బీఆర్ఎస్ మళ్లీ అధికారాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్‌తో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్.. ఎగ్జామ్ పోల్స్ తమకు శుభవార్తను అందిస్తాయని ఆశ భావం వ్యక్తంచేస్తోంది. ఈ ఉత్కంఠ భరితమైన పోరుకు సర్వం సిద్ధమైంది. ప్రతి నియోజకవర్గంలో మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. ఇక హైదరాబాదులో 15 నియోజకవర్గాలకు గాను కౌంటింగ్ సెంటర్స్ ను ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ప్రతి నియోజకవర్గంలో లెక్కింపు కోసం 14 చొప్పున టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్ ను ఏర్పాటు చేస్తారు. మొత్తం ఈవీఎంల లెక్కింపు కోసం 1766 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం 131 టేబుళ్లు, ఉంటాయి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే పోస్టల్ బ్యాలెట్ ఈవీఎం లెక్కింపు సమాంతరంగా కొనసాగుతుంది. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ సహా రాష్ట్రంలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ఎలాంటి ఊరేగింపులు చేయవద్దని ఇప్పటికే పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు..


## ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్ల పేలుడు

### -సిఆర్‌పిఎఫ్ జవాన్లకు గాయాలు

టీ మీడియా, డిసెంబర్ 2 , ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో శనివారం ఉదయం జరిగిన నక్సలైట్ల దాడిలో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లకు, ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం నేటి నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్‌జీఏ వారోత్సవాలు జరుపుకోనున్నట్లు నక్సలైట్లు కరపత్రాలను విడుదల చేశారు. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్‌జీఏ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగిస్తున్నారు. దీంతో ఛత్తీస్‌గఢ్ లోని దంతేవాడలో నక్సలైట్లు.. ఈరోజు ఉదయం సీఆర్పీఎఫ్ జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా గాయపడిన సీఆర్పీఎఫ్ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### -డి ఎ చెల్లింపు లకు ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్




**టీ మీడియా, డిసెంబర్ 2 హైదరాబాద్ :** తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించారు. అయితే అక్టోబర్ నెలలోనే తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చింది. దీంతో కొన్నింటికి ఆటంకాలు ఎదురయ్యాయి.ఎన్నికల వేళ లబ్ధి పొందేందుకు ప్రభుత్వం కొన్నింటిని అమలు చేస్తుందని భావించి ఈసీ అన్నింటిని నిలిపివేయించింది. తాజాగా ఎన్నికలు జరిగినప్పటికీ కోడ్ మాత్రం ఫలితాలు వచ్చేంత వరకు అమలు లోనే ఉంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ పెంచుతూ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉద్యోగులకు ప్రభుత్వం విడుదల చేయాలనుకున్న డి ఏ ఎలక్షన్ కోడ్ కారణంగా నిలిపివేసారు.. అయితే మూడు డి ఏ లను ఉద్యోగులకు విడుదల చేయడానికి అనుమతి ఇవ్వాలని ఈసీకి రాష్ట్ర ప్రభుత్వము లేక రాసింది.దీనిపై తాజాగా స్పందించిన ఎన్నికల సంఘం ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ చెల్లించేందుకు అనుమతిని ఇచ్చింది. అక్టోబర్ నెల నుంచి ఉద్యోగులకు డిఏ చెల్లింపునకు ఎటువంటి అభ్యంతరము లేదని ఈసీ చెప్పింది

## మళ్ళీ జనంలోకి చంద్రబాబు..

### -పొలిటికల్ టూర్ ఖరారు



**టీ మీడియా, డిసెంబర్ 2 ,విజయవాడ :** టీడీపీ అధినేత చంద్రబాబు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. సతీసమేతం గా ఇంద్రకీలాద్రిపై అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ఆపై చంద్రబాబు దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. నిన్న తిరుమల శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు.. రేపు సింహాచలం వెళ్లి అప్పన్న స్వామి దర్శించుకోనున్నారు. ఆపై డిసెంబర్ 5న శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్తారు. అలాగే రానున్న రోజుల్లో కడప దర్గా, గుణదల మేరీ మాత చర్చిలకు వెళ్తానన్నారు.ఈనెల 10వ తేదీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాల పర్యటన ఖరారైంది. రాజమండ్రి జైలు నుంచి బయటకు వచ్చిన తరువాత ఈ పర్యటన చేపట్టడంపై కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. 10న శ్రీకాకుళం, 11న కాకినాడ, 14న నరసరావుపేట, 15న కడపలో సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీలకు అతీతంగా సర్పంచ్, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు ఆహ్వానం అందించనున్నారు. పంచాయతీ రాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు.మానవ సంకల్పానికి దేవుని ఆశీస్సులు కోసం ఈ యాత్రకు శ్రీకారం చుట్టానన్నారు చంద్రబాబు. రేపు సింహాచలం దర్శనం చేసుకుని, 5న శ్రీశైల దర్శనం, అనంతరం కడప పెద్ద దర్గా కు కూడా వెళతాను అని తెలిపారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. రాష్ట్రంలో మరల పూర్వ వైభవం వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా ఆశీర్వచనం ఇవ్వమని భగవంతుడిని కోరినట్లు చెప్పారు. నా శేష జీవితం ప్రజలకు అంకితం.. ఈ నాలుగు రోజులు రాజకీయాలు మాట్లాడను అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



## బీఆర్ఎస్ సర్కార్ పై సీఈఓకు ఫిర్యాదు

### చేసిన టీ కాంగ్రెస్ నేతలు

**టీ మీడియా, డిసెంబర్ 2 హైదరాబాద్ :** ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు.. రాష్ట్ర ప్రభుత్వ అధికారాలు దుర్వినియోగం కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. ఇవాళ ఉదయం ఈసీ కార్యాలయానికి వెళ్లిన నాలుగు అంశాల విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేసింది. తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను కలిసిన అనంతరం బయటకు వచ్చిన కాంగ్రెస్ నేతల తరఫున ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ% బీఆర్ఎస్ నేతలకు సంబంధించిన కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. రూ.6 వేల కోట్లను తమకు నచ్చిన కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు బీఆర్ఎస్ సర్కార్ ప్రయత్నిస్తోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదన్నారు. రైతు బంధు నిధుల్ని కాంట్రాక్టర్ల బిల్లులకు మళ్లిస్తున్నారు. భూరికార్డులు మారుస్తున్నట్లు కూడా తమకు సమాచారం ఉందన్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని భూముల్ని ధరణి పోర్టల్‌లోకి మారుస్తున్నారని, ఈ విషయాలన్నీ సీఈవో దృష్టికి తీసుకెళ్లామన్నారు. అసైన్డ్ భూముల రికార్డులు మార్చకుండా చూడాలని కోరామన్నారు. ప్రభుత్వ లావాదేవీలపై విజిలెన్స్ నిఘా పెట్టాలని కోరామని తెలిపారు. అలాగే డిసెంబర్ 4వ తేదీన జరగబోయే కేబినెట్ భేటీలో కేసీఆర్ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా నిలువరించాలని కాంగ్రెస్ నేతలు ఈసీని కోరినట్లు తెలుస్తోంది. ఈసీని కలిసిన బృందంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీ గౌడ్, తదితరులు ఉన్నారు.

## సన్నీ డియోల్‌ను గెలిపిస్తే ఏం చేశాడు..?

### - గుర్దాస్‌పూర్ ఓటర్లకు అర్వింద్ కేజ్రీవాల్ ప్రశ్న

**టీ మీడియా, డిసెంబర్ 2, పంజాబ్ :** ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అప్పుడే లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. శనివారం పంజాబ్ రాష్ట్రంలోని గుర్దాస్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆప్ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేజ్రీవాల్ పాల్గొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకే ఓటేయాలని కోరారు. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి సన్నీ డియోల్‌ను గెలిపించారని, ఆయన ఏనాడైనా మీ దగ్గరికి వచ్చాడా..? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ప్రజల మధ్యకు రాలేని వ్యక్తిని ప్రజాప్రతినిధిగా గెలిపిస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. సన్నీ డియోల్ పెద్ద నటుడు, ఆయనను గెలిపిస్తే మన కోసం ఏదన్నా చేస్తాడని అంతా ఆశించామని.. కానీ అలాంటి పెద్దవాళ్లు సామాన్యులకు ఏమీ చేయరని అన్నారు. కాబట్టి ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని, వాళ్లు మీకు పనులు చేసి పెడతారని కేజ్రివాల్ చెప్పారు.

# కౌంటింగ్ సెంటర్లలో భద్రత ఏర్పాట్లు

## - జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ప్రజలకు ఎన్నికల సిబ్బంది పార్టీ అభ్యర్థులు, ప్రధాన ఏజంట్లకు కౌంటింగ్ ఏజంట్లకు ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ అభ్యర్థుల ఓట్ల లెక్కింపు చిట్యాల గ్రామ పరిధిలో గల అగ్రికల్చర్ మార్కెట్ వ్యవసాయ మార్కెట్ గోదాము యందు ఉన్నందున కౌంటింగ్ సజావుగా జరగేందుకు ప్రజలు సహకరించగలరు జిల్లా ఎస్పీ తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో తేది: డిసెంబర్ 3 (ఆదివారం) ఉదయం 6 గంటల నుండి తేది: డిసెంబర్ 4 (సోమవారం) ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కావున ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడడం నిషేదం గలదు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 1 ( ఒక ) కిలోమిటర్ రేడియస్ వరకు ప్రజలు గుమ్మి గూడవద్దు. మధ్యం అమ్మకాలు డిసెంబర్ 3 ఉదయం 6 గంటల నుండి డిసెంబర్ 4 ఉదయం 6గంటల వరకు "నిషేదము " గలదు ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదు. టపాసులు కాల్చడం నిషేధించబడింది. కౌంటింగ్ కౌంటింగ్ సెంటర్ ప్రాంతం వద్ద " పోలీస్ పటిష్ట భద్రత" ఏర్పాటు చేయడం జరిగింది.రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి (సెక్యూరిటి వారికి) చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రనికి ప్రవేశం గలదు.మోబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదు.గెలుపొందిన అభ్యర్థులు /కార్యకర్తలు డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీలు టపాసులు కాల్చడం నిషేధించబడింది.ప్రతీ ఒక్కరు పోలీసులకు,రెవెన్యూ సిబ్బందికి సహకరించగలరు. ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించని యెడల వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్ట రిత్య చర్యలు తీసుకోనబడును .వనపర్తి జిల్లాలో తేది: 3-12-2023 రోజున జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున ఈ కార్యక్రమానికి హజరయ్యే అభ్యర్థులు / కౌంటింగ్ ఏజంట్లు / మీడియా ప్రతినిధులు పోలీసు వారు తెలియజేసిన ఈ దిగువ సూచనల ప్రకారం పాటించాలని జిల్లా పోలీస్ తరపున విజ్ఞప్తి చేశారు.



**గమనిక : అగ్రికల్చర్ మార్కెట్ గోదాం కౌంటింగ్ సెంటర్ లోనికి జిల్లా ఎన్నికల అధికారులు/ సిబ్బంది సర్వీసు ప్రొవైడర్స్ - అంబులెన్స్, ఫైరింజన్ వాహనాలు మాత్రమే లోనికి అనుమతించబడును. వేరే ఇతర వాహనాలు అమనుమతి లేదు అని తెలిపారు.**

## కౌంటింగ్ సెంటర్లో ఏర్పాట్లను సమీక్షించిన

### - వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :** చిట్యాల లోని ఏ.ఎం.సీ వ్యవసాయ మార్కెట్ గోదాం లోని కౌంటింగ్ సెంటర్ లో అట్లను వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవర్ స్వయంగా సమీక్షించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందనాలు పవర్ ప్రసంగిస్తూ డిసెంబర్3 తేదీన నిర్వహించే కౌంటింగ్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాల్లో లైటింగ్. విద్యుత్ సరఫరా. సౌండ్ సిస్టం. టేబుల్స్ ఏర్పాటు సరిగా ఉండేలా చూడాలని. కౌంటింగ్ రోజు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు చిత్రంలో వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి. వనపర్తి రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్. కలెక్టర్ సరసి తిలక్ రెడ్డి. నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి



**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :** శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న మంత్రి సంగిరెడ్డి నిరంజన్ రెడ్డి శనివారం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని సతీమణి వాసంతి కుటుంబసభ్యులతో పాటు మున్సిపల్ ఛైర్మెన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమ అర్చన నిర్వహించి పూజలు నిర్వహించినారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వనపర్తి అభివృద్ధి కొనసాగడానికి నాకు విజయాన్ని ఇచ్చి ప్రజాసేవకు అంకితం అయ్యేవిధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు.అధికారుల అలయ మర్యాధలతో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మంత్రి కూతురు తేజస్విని, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆయన సతీమణి భారతి తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై దాడులు

### 178 మంది మృతి



**టీ మీడియా, డిసెంబర్ 2 ,గాజా :** ఇజ్రాయెల్ సైన్యం గాజాపై మళ్లీ దాడులు ప్రారంభించింది. వారం రోజుల కాల్పుల విరమణ అనంతరం ఇజ్రాయెల్ శుక్రవారం ఉదయం నుంచే దాడులు ప్రారంభించింది. మళ్లీ మొదలైన ఈ దాడుల్లో 178 మంది మృతి చెందారని, సుమారు 589 మందికి గాయపడ్డారని గాజాలోని హమాస్ నియంత్రిత ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. అయితే తాజా దాడులకు హమాస్‌నే కారణమని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) ఆరోపించింది. హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై క్షిపణులు ప్రయోగించారు. దీంతో మళ్లీ దాడులు ప్రారంభించడం జరిగింది అని ఐడిఎఫ్ శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా పేర్కొంది. ఇజ్రాయెల్- హమాస్ సంధి ప్రకారం.. నవంబర్ 24-30 తేదీ వరకు 80 మంది ఇజ్రాయిలీలు, 24 మంది విదేశీపౌరులను హమాస్ విడుదల చేయగా.. 240 మంది పాలస్తీనా ఖైదీదలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. అయితే గాజాలో 17 మంది మహిళలు, పిల్లలతో సహా 136 మంది బంధీలుగా ఉన్నారని ఐఎడిఎఫ్ తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని నివాస ప్రాంతాలపై దాడులు కొనసాగిస్తోంది. దక్షిణ గాజాలోని ప్రాంతాలను ఖాళీ చేయాలని ఆదేశిస్తూ శుక్రవారం ఐడిఎఫ్ కరపత్రాలను జారవిడిచింది.

## రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఆర్బిట్రేషన్ వ్యవస్థ

### - ఉప రాష్ట్రపతి



**టీ మీడియా, డిసెంబర్ 2, న్యూఢిల్లీ:** దేశ ఆర్బిట్రేషన్ వ్యవస్థ రిటైర్డ్ న్యాయమూర్తుల చేతుల్లో ఉందని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్ అన్నారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఈ వ్యాఖ్యలు చేశారు. అర్హులైన ఇతరులకు అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఇప్పుడు మనం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందని, అవసరమైన మార్పులు చేయాలన్నారు. అవసరమైతే చట్టాలను సైతం మార్పు చేయాలన్నారు. దేశంలో ఉన్నంతగా రిటైర్డ్ జడ్జిలకు ఆర్బిట్రేషన్ వ్యవస్థపై ఇంత బలమైన పట్టు ఏ దేశంలోనూ, మరే ఇతర వ్యవస్థలోనూ లేదని లేదన్నారు. కార్యక్రమానికి హాజరైన సుప్రీంకోర్టు సీజేఐ జస్టిస్ చంద్రచూడ్‌ను ఉప రాష్ట్రపతి ప్రశంసించారు. ఒక వ్యక్తి ఈ దేశ న్యాయవ్యవస్థలో పెనుమార్పులు తెస్తున్నారని, ఆయనే దేశ ప్రధాన న్యాయమూర్తి అంటూ కితాబిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ ఆర్బిట్రేషన్ వ్యవస్థలో వైవిధ్యం కొరవడిందని.. రిటైర్డ్ న్యాయమూర్తులు ఈ రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. దీనిపై వైస్ ప్రెసిడెంట్ స్పందిస్తూ.. ఆయనకు (సీజేఐకి) సెల్యూట్ చేస్తున్నానని.. ఇతర అర్హులైన వారిని విస్మరిస్తున్నారన్నారు. సీజేఐ చేసిన ఈ ప్రకటన తనకు చిరకాలం గుర్తుండిపోతుందని, మధ్యవర్తిత్వ ప్రక్రియకు బలం చేకూరుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. భారత్‌లో తగినంత సంఖ్యలో అర్హత ఉన్న వ్యక్తులు ఉన్నారని.. కానీ వారు ఆర్బిట్రేషన్ వ్యవస్థలోకి ఎంపికవడం లేదన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులకు హైకమాండ్ అలర్ట్.

### -తెలంగాణకు రానున్న ఏఐసీసీ అగ్ర నేతలు



**టీ మీడియా, డిసెంబర్ 2,హైదరాబాద్ :** ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ముందుగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తర్వాత 8.30 గంటల నుంచి ఈవీఎంలలో నమోదైన ఓట్ల లెక్కింపు కొనసాగనుంది. అయితే, ఎగ్జిట్ పోల్స్ అన్ని పార్టీల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరి ఫైట్ జరగుతుందని.. హంగ్ వచ్చే అవకాశముందని కొన్ని సర్వేలు చెప్పగా.. మరికొన్ని సర్వేలు కాంగ్రెస్ దే పై చేయి ఉంటుందని ప్రకటించాయి. అయితే, కాంగ్రెస్ గెలుస్తుందన్న ఊహాగానాల మధ్య కాంగ్రెస్ హై కమాండ్ అప్రమత్తం అయింది. గెలిచిన ఎమ్మెల్యేలు చేజారకుండా ఉండేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి చాలా పకడ్బందీగా వ్యవహరించేందుకు సమాయత్తమవుతోంది. తమ పార్టీ అధికారంలోకి వస్తుందని గట్టిగా నమ్ముతున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో పరిస్థితిని పరిశీలించేందుకు కాంగ్రెస్ హైకమాండ్ కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపిస్తోంది. సాయంత్రం వరకు డీకే శివకుమార్ హైదరాబాద్ కు రానున్నారు. ఇప్పటికే అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ పలు సూచనలు చేసింది.. గెలిచిన అభ్యర్థులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ కు రావాలని ఆదేశించింది.అంతేకాకుండా.. తెలంగాణకు ఏఐసీసీ పెద్దలను కూడా రంగంలోకి దింపింది హైకమాండ్.. రేపు ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణకు రానున్నారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చిదంబరం, సుశీల్ కుమార్ షిండే, సూర్జేవాలాకు టీకాంగ్రెస్ వ్యవహారాల బాధ్యతలను అప్పగించింది. రేపు ఉదయాన్నే చిదంబరం, షిండే, సూర్జేవాలా హైదరాబాద్‌కు రానున్నారు.ఏఐసీసీ పెద్దలు ఎన్నికల ఫలితాలపై పరిశీలన జరపడంతోపాటు గెలిచిన అభ్యర్థులకు పలు సూచనలు చేయనున్నారు. అంతేకాకుండా.. హైదరాబాద్ వచ్చిన ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు.

## లండన్‌లో భారత విద్యార్థి మృతి

### -పోలీసులు వెల్లడి




టీ మీడియా, డిసెంబర్ 2 ,లండన్ : లండన్‌లో భారత విద్యార్థి మిత్‌కుమార్ పటేల్ (23) మృతి చెందాడు. ఈ మేరకు సమాచారాన్ని పోలీసులు వెల్లడించారు. మిత్ కుమార్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉన్నత చదువుల కోసం లండన్‌కి వెళ్లాడు. రెండు నెలల అనంతరం నవంబర్ 17వ తేదీన మిత్‌కుమార్ అదృశ్యమయ్యాడు. దీంతో బంధువుల ఫిర్యాదుమేరకు అతనిపై మిస్సింగ్ కేసు నమోదైంది. ఆ తర్వాత నాలుగురోజులకు నవంబర్ 21వ తేదీన తూర్పు లండన్‌లోని కానరీ వార్ఫ్ ప్రాంతానికి సమీపంలో థేమ్స్ నదిలో పోలీసులు అతని మృతదేహాన్ని గుర్తించారు. అతని మృతదేహాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు బయటకు తీశారు. అయితే మిత్‌కుమార్ మృతికి సంబంధించి ఎలాంటి అనుమానాలు లేవని మెట్రోపాలిటన్ పోలీసులు తెలిపారు. కాగా, మిత్‌కుమార్ వ్యవసాయ కుటుంబానికి చెందినవాడు. అతని తల్లిదండ్రులకు ఆర్థిక సాయం చేసేందుకు గో ఫండ్ మీ అనే ఆన్‌లైన్ ఫండ్ రైజర్ ద్వారా నిధులను సేకరణ ప్రారంభించినట్లు తన బంధువు పార్థ్‌పటేల్ తెలిపాడు. ఒక్క వారం వ్యవధిలోనే జీబీపీ (గ్రేట్ బ్రిటన్ పౌండ్స్) 4,500కి (భారత కరెన్సీలో 4 లక్షల 76 వేలు) పైగా వచ్చాయని పటేల్ అన్నారు.'ఉన్నత చదువుల కోసం మిత్‌కుమార్ సెప్టెంబర్‌లో లండన్‌కి వచ్చాడు. షెఫీల్డ్ హాలం విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సు చదవడానికి ఇక్కడికి వచ్చాడు. ఇక్కడ అమెజాన్‌లో అతనికి పార్ట్‌టైం జాబ్ కూడా వచ్చింది. నవంబర్ 17వ తేదీ డైలీ వాక్‌కి వెళ్లిన మిత్.. మళ్లీ తిరిగి ఇంటికి వెళ్లలేదు. మాకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాం. ఇంతలోనే చనిపోవడం బాధకు గురిచేస్తుంది. సేకరించిన డబ్బుల్ని అతని కుటుంబానికి అందజేస్తాం. మృతదేహాన్ని భారత్‌కి పంపిస్తాం.' అని పార్థ్‌పటేల్ అన్నారు.

## బీసీ బిల్లు కోసం 13,14 తేదీల్లో పార్లమెంట్ ముట్టడి

### -ఆర్.కృష్ణయ్య



**టీ మీడియా, డిసెంబర్ 2 హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేలాది మందితో ఈ నెల 13,14వ తేదీలలో 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని చేపట్టి పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. బీసీలంటే బిచ్చగాళ్లు కాదని, బీసీలంటే వాటాదారులని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న దాదాపు 16 లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 54 శాతం బీసీలు ఉన్నారని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారుహైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల బీసీ సంఘాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వేలాది మందితో ఈ నెల 13,14వ తేదీలలో 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని చేపట్టి పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. బీసీలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. బీసీలంటే బిచ్చగాళ్లు కాదని, బీసీలంటే వాటాదారులని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న దాదాపు 16 లక్షల ఉద్యోగాలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 54 శాతం బీసీలు ఉన్నారని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఓట్ల లెక్కింపులో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

### -డీజీపీ అంజనీ కుమార్



**టీ మీడియా, డిసెంబర్ 2 హైదరాబాద్ :** ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. సీపీలు, ఎస్‌పీలతో డీజీపీ శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుపై సమీక్షించారు. లెక్కింపు కేంద్రాల వెలుపల పటిష్ఠ నిఘా పెట్టాలని, కేంద్రాల లోపల సైతం దృష్టి సారించాలని అంజనీ కుమార్ సూచించారు. చివరి రౌండ్లలో ఉత్కంఠగా ఉండే అవకాశం ఉంటుందని, ఆ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారులెక్కింపు కేంద్రాల వద్ద ఎవరినీ గుమిగూడనివ్వొద్దని, పికెటింగ్ చేయడంతో పాటు అదనపు బలగాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ప్రతీకారదాడులు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ప్రధాన పార్టీ అభ్యర్థులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఎవరు గెలుపొందినా పోలీసులకు సహకరించేలా వివరించాలని చెప్పారు. ఇప్పటి వరకు ఎలాంటి విఘాతం లేకుండా ఎన్నికల బందోబస్తు నిర్వహించామని, ఈ రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండి, ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సీపీలు, ఎస్పీలను డీజీపీ అంజనీ కుమార్ ఆదేశించారు.

## నూతన ఓటును ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి



**టీ మీడియా, డిసెంబర్ 2, మహానంది:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటును నమోదు చేసుకోవాలని బి ఎల్ వోలు వెంకటేశ్వర్లు,సుబ్బారాయుడు, లింగమయ్య, తెలిపారు. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహానంది తాహాసిల్దార్ జనార్దన్ శెట్టి సూచనల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమం 8 పోలింగ్ బూతులలో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బి ఎల్ వో లు మాట్లాడుతూ ఓటర్లలో మార్పులు మూడు దరఖాస్తులను, కొత్త ఓటర్లు మూడు దరఖాస్తులు వచ్చాయని, 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సరిచూసుకోవాలని తెలిపారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఎల్ వోలు వెంకట్రాముడు, ఝాన్సీ, అరుణ, మల్లికార్జున, చంద్రమోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



**టీ మీడియా, డిసెంబర్ 2, పెద్దపల్లి బ్యూరో :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఊషన్నపల్లె గ్రామానికి చెందిన ముస్కే మల్లయ్య శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు తన వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఉదయం 3:30 గంటల వరకు ఇంట్లోనే ఉన్నాడని నాలుగు గంటలకు చూసేసరికి ఇంట్లో లేడని బయట వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయిన సంఘటన చూడడం జరిగింది కాగా మృతనికి భార్య స్వరూప, కొడుకు శ్రీకాంత్, కూతుళ్లు కోమల, శ్యామల, ఉన్నారు. సంఘటన స్థలానికి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై శ్రీనివాస్ వచ్చి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.



## అమ్మవారిని దర్శించుకున్న వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి

### - తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 2, వనపర్తి బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో జోగులాంబ అమ్మవారిని శనివారం వనపర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మేఘా రెడ్డికి అర్చకులు, పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదనంతరం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. అయన వెంట రంగాపురం రాంచంద్రారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, ధర్మారెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

## కూలే ప్రమాదంలో లీనింగ్ టవర్

### - ఇటలీ పట్టణంలో హై అలర్ట్



**టీ మీడియా, డిసెంబర్ 2, న్యూఢిల్లీ:** ఇటలీలో ప్రఖ్యాతి గాంచిన లీనింగ్ టవర్ శిథిల దశకు చేరకున్నది. ఆ టవర్ ఎప్పుడైనా కూలే ప్రమాదం ఉన్నది. ఇటలీలోని బొలొగ్నాలో ఉన్న ఆ టవర్‌ను గారిసెండ టవర్ అని కూడా పిలుస్తారు. దాదాపు వెయ్యి ఏళ్ల నుంచి ఆ టవర్ ప్రపంచ పర్యాటకుల్ని ఆకర్షిస్తోంది. అయితే ఇటీవల ఆ టవర్ ఎక్కువగా వంగుతోందని, దాని వల్ల ఆ టవర్ కూలే ప్రమాదం ఉన్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. 150 ఫీట్ల ఎత్తు ఉండే ఆ టవర్ 14వ శతాబ్దం నుంచి సుమారు 4 డిగ్రీల వంగి ఉంటోంది. ఆ టవర్‌కు అనేక సార్లు మరమ్మత్తులు చేశారు. పీసా టవర్ తరహాలోనే గారిసెండా టవర్ కూడా వంగుతున్న విషయం తెలిసిందే. పీసా టవర్ మాత్రం 5 డిగ్రీలు వంగి ఉంటుంది. అకస్మాత్తుగా ఒకేసారి టవర్ పడిపోయే ఛాన్సు ఉందని, ఆ విపత్తు నుంచి తప్పించుకునేందుకు టవర్ చుట్టు మెటల్ కార్డన్ నిర్మించనున్నట్లు అధికారులుత తెలిపారు. ఒకవేళ టవర్ కూలితే నష్టాన్ని తగ్గించేందుకు మెటల్ కార్డన్‌ను నిర్మిస్తున్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలి

### - బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి



**టీ మీడియా, డిసెంబర్ 2, లక్నో:** దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్‌లో ఆమె ఈ డిమాండ్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ఈ మీటింగ్‌ను నిర్వహించారు. కుల గణన కోసం దేశంలోని అన్ని దిక్కుల నుంచి డిమాండ్ వస్తున్నట్లు ఆమె తెలిపారు. కుల గణన డిమాండ్‌తో బీజేపీ నిద్రలేని రాత్రులు గడుపుతోందని విమర్శించారు. జాతీయ స్థాయిలో సరైన పద్ధతిలో కుల గణన చేపట్టాలని, ప్రజలకు అందాల్సిన హక్కుల్ని అందేలా చూడాలని మాయావతి డిమాండ్ చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 4వ తేదీన ప్రారంభంకానున్నాయి. డిసెంబర్ 22వ తేదీ వరకు 15 సిట్టింగ్స్ ఉంటాయి.

## ఇప్పుడు సింధియా లేడు.. మాకు ఆ భయం లేదు

### - దిగ్విజయ సింగ్




**టీ మీడియా, డిసెంబర్ 2, భోపాల్:** తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటు నేడు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. దాంతో ఈ నాలుగు రాష్ట్రాల్లో ఓడెదెవరు..? గెలిచేదెవరు..? అనే విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ సింగ్‌ను మీడియా పలుకరించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, బీజేపీ మీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంతో సర్కారు కూలిపోయిందిగా అని మీడియా ప్రశ్నించగా.. ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని డిగ్గీ రాజా చెప్పారు. ఇప్పుడు మా పార్టీలో సింధియా లేదని, విశ్వాసఘాతకులు లేరని, కాబట్టి హార్స్ ట్రేడింగ్ భయం మాకు లేదని దిగ్విజయ సింగ్ అన్నారు.

## ఐడీబీఐ బ్యాంకులో రుణాల పేరుతో మోసం

### ఈడీ దర్యాప్తు




**టీ మీడియా, డిసెంబర్ 2 , రాజమహేంద్రవరం:** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం ఐడీబీఐ బ్యాంకులో రుణాల మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు కొనసాగుతోంది. రైతుల పేరుతో రుణాలు, ఉద్యోగం పేరుతో అమాయకుల నుంచి ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించిన నిందితులు.. ఐడీబీఐ బ్యాంకులో కిసాన్ క్రెడిట్ కార్డులపై భారీ మొత్తంలో రుణాలు తీసుకున్నారు. దాదాపు రూ.311.50 కోట్లను నిందితులు వారి సొంత ఖాతాల్లోకి మళ్లించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. ఆ రుణాలతో సొంత వ్యాపారాలు, ఆస్తులు కొనుగోలు చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ ఏడాది నవంబర్ 29న ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆరు ప్రాంతాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. నిందితులకు చెందిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. ల్యాప్‌టాప్‌లు, హార్డ్‌డిస్క్‌లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు చెందిన స్థిర, చరాస్తులు సీజ్ చేశారు.

### ఇష్టానుసారం వ్యవహరిస్తే

## రాష్ట్రాల మధ్య సంబంధాలకు దెబ్బ

**- గుత్తా సుఖేందర్ రెడ్డి**



**టీ మీడియా, డిసెంబర్ 2, నల్లగొండ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దుస్సాహం చేసిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుపై దండయాత్ర చేసి 13 గేట్లను అక్రమించడం దుర్మార్గపు చర్యగా అభివర్ణించారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, దురాలోచనతోనే ఏపీ ప్రభుత్వం ఈ దుశ్చర్యకు పాల్పడిందని విమర్శించారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే రాష్ట్రాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయన్నారు. నల్లగొండలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ పర్యవేక్షణలో శ్రీశైలం, తెలంగాణ ప్రభుత్వ పర్యవేక్షణలో నాగార్జున సాగర్ ఉండాలన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా సాగర్‌ను దురాక్రమించడం సరికాదని హితవు పలికారు. ఏపీ ప్రభుత్వ విధానం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండు రాష్ట్రాల మధ్య సామరస్య వాతావరణానికి విఘాతం కలిగేలా ఉందని చెప్పారు. కుడి కాలువకు నీటి విడుదల ఆపాలని కృష్ణా రివర్ బోర్డ్ ఆదేశించిందన్నారు. అయినా నీటి విడుదల కొనసాగుతున్నదని, పోలీసులు వెనక్కి వెళ్లలేదని తెలిపారు. రాష్ట్రాల పరిధిలో వుండే హక్కులను కేంద్రం చేతుల్లోకి పోయేలా ఆంధ్ర ప్రభుత్వం కుట్ర చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి అధికారంలో రానుందని చెప్పారు. తమకు పూర్తి విశ్వాసం ఉందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ అబద్ధాలేనని స్పష్టం చేశారు. ఆదివారం జరుగనున్న ఎన్నికల కౌంటింగ్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం కనబడుతుందన్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని, ఎగ్జిట్ పోల్స్ ఏవి నిజం కావని తెలిపారు.

## ఢిల్లీలో పలు ప్రాంతాల్లో క్షీణించిన గాలి నాణ్యతలు



**టీ మీడియా, డిసెంబర్ 2, న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో చాలా ప్రాంతాల్లో గాలి నాణ్యతలు (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) చాలా పేలవంగా నమోదయ్యాయని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) శనివారం తెలిపింది. ఢిల్లీలోని ఆనంద్ విహార్, అశోక్ విహార్ ప్రాంతాల్లో ఎక్యూఐ స్థాయిలు బాగా క్షీణించాయి. శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఆనంద్ విహార్ 388, అశోక్ విహార్ 386 ఎక్యూఐ రికార్డు నమోదయ్యాయని కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. కాగా, శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఆనంద్ విహార్, అశోక్ విహార్ ప్రాంతాల్లో 412, 405 ఎక్యూఐ రికార్డు నమోదైంది. అయితే నిన్నటి కంటే.. ఈరోజుకి ఎక్యూఐలు మెరుగుపడినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో తీవ్రమైన వాయు కాలుష్యం వల్ల ఢిల్లీవాసులు శ్వాససంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని అక్కడ స్థానికుడు అభిషేక్ తెలిపారు.

## విద్యుత్ వినియోగంపై అప్రమత్తంగా ఉండండి

**- మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి**



**టీ మీడియా, డిసెంబర్ 2, మహానంది:** తుఫాన్ కారణంగా విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలంలో తుఫాను ప్రభావంతో ఏడతెరిపిలేని వర్షాలు కురుస్తాయని, ఆ వర్షాలు కురిసినప్పుడు మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను,తడి చేతితో తాకవద్దని తెలిపారు.ఈ వర్షాల దాటికి విద్యుత్ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని,రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని,రైతు సోదరులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు.పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని అని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి, ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

## ఇద్దరు మావోయిస్టు పార్టీ సాంకేతిక నిపుణుల అరెస్ట్



**టీ మీడియా, డిసెంబర్ 2, రామగుండం :** మావోయిస్టు పార్టీలో సాంకేతిక నిపుణులుగా పనిచేస్తున్న ఇద్దరు మావోయిస్టు సభ్యులను రామగుండం పోలీసులు అరెస్టు చేశారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమో రాజేశ్వరి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం గ్రామంలో ఓ ఇంట్లో ఇద్దరు మావోయిస్టు సభ్యులున్నారన్న సమాచారం మేరకు ఆ ఇంటిని తనిఖీ చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని ఆమె పేర్కొన్నారు. సీపీఐ మావోయిస్టు పార్టీ సెంట్రల్ టెక్నికల్ టీం క్యాడర్ గంగాధర రావు అలియాస్ నర్సన్న , అతడి భార్య భవానీ అలియాస్ సుజాత అలియాస్ శ్యామలను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఏపీలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన గంగాధర రావు, మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన భవానిని అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి రూ. 1. 57,900 , రెండు మొబైల్ ఫోన్లు, ఆధార్, పాన్‌కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రెండు పెన్ డ్రైవ్‌లు, తెలంగాణ రెండవ ప్లీనరీ తీర్మానాల ప్రతులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**టీ మీడియా, డిసెంబర్ 2, లక్షెట్టిపేట :** లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల ప్రజలకు,వివిధ పార్టీల కార్యకర్తలకు, నాయకులకు, స్వతంత్ర అభ్యర్ధులకి ,వాళ్ళ అనుచరులకు,మంచిర్యాల నియోజకవర్గ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో భాగంగా నేడు ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నందు వలన ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు,డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమిగూడటం చట్టరీత్యా నేరం. ముఖ్యంగా ప్రజలు గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.అదేవిధంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుంది కావున ప్రజలు పోలీసులకు సహకరించవలసిందిగా,మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలి అని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ ఎస్.ఐ లక్ష్మణ్ తెలిపారు.




## ఏఏ పార్టీల నుంచి ఏఏ అభ్యర్థులు

### -ఎక్కడెక్కడి నుంచి ఉన్నారంటే..

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | సిర్పూర్ | కోనేరు కోనప్ప | రావి శ్రీనివాస్ | పాల్వాయిహరీశ్ | ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ (బీఎస్పీ) |
| 2 | చెన్నూరు (ఎస్సీ) | బాల్క సుమన్ | గడ్డం వివేక్ | దుర్గం అశోక్ | |
| 3 | బెలంపల్లి (ఎస్సీ) | దుర్గం చిన్నయ్య | గడ్డం వినోద్ | కొయ్యలఎమాజీ | |
| 4 | మంచిర్యాల | నడిపల్లిదివాకర్ రావు | కె. ప్రేమ్ సాగర్ | వీరబెల్లిరఘునాథ్ | |
| 5 | అసిఫాబాద్ (ఎస్టీ) | కోవా లక్ష్మి | అజ్మీరా శ్యామ్ | ఆత్మారాం నాయక్ | |
| 6 | ఖానాపూర్ (ఎస్టీ) | భూక్యా జాన్సన్ | వెడ్మ బొజ్జు | రమేష్ రాథోడ్ | |
| 7 | ఆదిలాబాద్ | జోగు రామన్న | కంది శ్రీనివాస్ రెడ్డి | పాయల్ శంకర్ | |
| 8 | బోథ్ (ఎస్టీ) | అనిల్ జాదవ్ | ఆదె గజేందర్ | సోయంబాపూరావు | |
| 9 | నిర్మల్ | ఇంద్రకరణ్ రెడ్డి | శ్రీహరి రావు | ఏలేటిమహేశ్వర్రెడ్డి | |
| 10 | ముథోల్ | జి విఠల్ రెడ్డి | నారాయణరావు | రామారావు పటేల్ | |
| 11 | ఆర్మూర్ | జీవన్ రెడ్డి | పి. వినయ్ కుమార్ | పి. రాకేష్ రెడ్డి | |
| 12 | బోధన్ | షకీల్ అహ్మద్ | పి. సుదర్శన్ రెడ్డి | వడ్డి మోహన్ రెడ్డి | |
| 13 | జుక్కల్ (ఎస్సీ) | హనుమంతు షిండే | లక్ష్మీ కాంతరావు | అరుణతార | |
| 14 | బాన్సువాడ | పోచారం శ్రీనివాస్ | ఏనుగు రవీందర్ | లక్ష్మీ నారాయణ | |
| 15 | ఎల్లారెడ్డి | జాజుల సురేందర్ | మదన్ మోహన్ | వి. సుభాష్ రెడ్డి | |
| 16 | కామారెడ్డి | కెసీఆర్ | రేవంత్ రెడ్డి | వెంకటరమణారెడ్డి | |
| 17 | నిజామాబాద్ అర్బన్ | గణేష్ బిగాలా | షబ్బీర్ అలీ | సూర్య నారాయణ | |
| 18 | నిజామాబాద్ రూరల్ | బాజిరెడ్డి గోవర్ధన్ | ఆర్. భూపతి రెడ్డి | దినేశ్ కులచారి | |
| 19 | బాల్కొండ | ప్రశాంత్ రెడ్డి | సునీల్ కుమార్ | ఏలేటిఅన్నపూర్ణమ్మ | |
| 20 | కోరుట్ల | సంజయ్ రావు | జె. నర్సింగ్ రావు | ధర్మపురి అరవింద్ | |
| 21 | జగిత్యాల | ఎం సంజయ్ | టి. జీవన్ రెడ్డి | భోగ శ్రావణి | |
| 22 | ధర్మపురి (ఎస్సీ) | కొప్పుల ఈశ్వర్ | లక్ష్మణ్ కుమార్ | ఎస్. కుమార్ | |
| 23 | రామగుండం | కోరుకంటి చందర్ | రాజ్ ఠాకూర్ | కందులసంధ్యారాణి | |
| 24 | మంథని | పుట్టా మధుకర్ | దుద్దిళ్ల శ్రీధర్ బాబు | చందుపట్లసునీల్రెడ్డి | |
| 25 | పెద్దపల్లి | దాసరి మనోహర్ | విజయ రమణారావు | దుగ్యాల ప్రదీప్ | |
| 26 | కరీంనగర్ | గంగుల కమలాకర్ | పురుమల్ల శ్రీనివాస్ | బండి సంజయ్ | |
| 27 | చొప్పదండి(ఎస్సీ) | సుంకే రవిశంకర్ | మేడిపల్లి సత్యం | బొడిగె శోభ | |
| 28 | వేములవాడ | లక్ష్మీనరసింహారావు | ఆది శ్రీనివాస్ | సీహెచ్ వికాస్ రావు | |
| 29 | సిరిసిల్ల | కేటీఆర్ | కేకే. మహేందర్ రెడ్డి | రాణి రుద్రమ | |
| 30 | మానకొండూరు(ఎస్సీ) | రసమయి బాలకిషన్ | కె. సత్యనారాయణ | ఆరేపల్లి మోహన్ | |
| 31 | హుజురాబాద్ | పాడి కౌశిక్ రెడ్డి | వొణితల ప్రణవ్ | ఈటల రాజేందర్ | |
| 32 | హుస్నాబాద్ | ఒడితెల సతీష్ | పొన్నం ప్రభాకర్ | శ్రీరాంచక్రవర్తి | |
| 33 | సిద్దిపేట | హరీష్ రావు | పూజల హరికృష్ణ | డి. శ్రీకాంత్ రెడ్డి | |
| 34 | మెదక్ | పద్మాదేవేందర్ | మైనంపల్లి రోహిత్ | పంజా విజయ్ | |
| 35 | నారాయణఖేడ్ | ఏం భూపాల్ రెడ్డి | సంజీవ్ రెడ్డి | జనవాడె సంగప్ప | |
| 36 | ఆందోల్ (ఎస్సీ) | చంటి క్రాంతి కిరణ్ | దామోదరరాజనర్సింహ | పల్లి బాబుమోహన్ | |
| 37 | నరసాపూర్ | సునీతా లక్ష్మారెడ్డి | ఆవుల రాజిరెడ్డి | మురళీ యాదవ్ | |
| 38 | జహీరాబాద్ (ఎస్సీ) | మాణిక్ రావు | ఆగం చంద్రశేఖర్ | రాజ నర్సింహా | |
| 39 | సంగారెడ్డి | చింతా ప్రభాకర్ | జగ్గారెడ్డి | పులిమామిడి రాజు | |
| 40 | పటాన్ చెరు | మహిపాల్ రెడ్డి | కాటా శ్రీనివాస్ రెడ్డి | నందీశ్వర్ గౌడ్ | జె. మల్లికార్జున్ (సీపీఎం) |
| 41 | దుబ్బాక | కొత్త ప్రభాకర్ రెడ్డి | చెరకు శ్రీనివాస్ రెడ్డి | ఎం.రఘునందన్రావు | |
| 42 | గజ్వేల్ | కెసిఆర్ | నర్సారెడ్డి | ఈటల రాజేందర్ | |
| 43 | మేడ్చల్ | మల్లారెడ్డి | వజ్రేష్ యాదవ్ | ఏనుగు సుదర్శన్ | |
| 44 | మల్కాజ్గిరి | మర్రిరాజశేఖర్ రెడ్డి | హన్మంతరావు | ఎన్.రామచంద్రరావు | |
| 45 | కుత్బుల్లాపూర్ | కేపీ వివేకానంద | హన్మంతారెడ్డి | కూన శ్రీశైలంగౌడ్ | |
| 46 | కుకట్పల్లి | కృష్ణారావు | బండి రమేష్ | ప్రేమ్ కుమార్(జనసేన) | |
| 47 | ఉప్పల్ | బండారి లక్ష్మారెడ్డి | ఎం.పరమేశ్వర్ రెడ్డి | ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ | |
| 48 | ఇబ్రహీంపట్నం | మంచిరెడ్డి కిషన్రెడ్డి | మల్ రెడ్డి రంగారెడ్డి | నోముల దయానంద్ | పగడాల యాదయ్య (సీపీఎం) |
| 49 | ఎల్బీనగర్ | దేవిరెడ్డిసుధీర్ రెడ్డి | మధుయాస్కీ గౌడ్ | సామ రంగారెడ్డి | |
| 50 | రాజేంద్రనగర్ | టి ప్రకాష్ గౌడ్ | కస్తూరి నరేందర్ | తోకల శ్రీనివాస్ రెడ్డి | స్వామి యాదవ్ (సీపీఎం) |
| 51 | మహేశ్వరం | సబితా ఇంద్రారెడ్డి | కిచ్చెన్నగారిలక్ష్మారెడ్డి | శ్రీరాములు యాదవ్ | |
| 52 | శేరిలింగంపల్లి | అరికెపూడి గాంధీ | జగదీశ్వర్ గౌడ్ | రవికుమార్ యాదవ్ | |
| 53 | చేవెళ్ల (ఎస్సీ) | కాలె యాదయ్య | భీమ్ భారత్ | కేఎస్ రత్నం | |
| 54 | పరిగి | కొప్పులమహేష్ రెడ్డి | టి. రామ్మోహన్ రెడ్డి | మారుతి మోహన్ | |
| 55 | వికారాబాద్ (ఎస్సీ) | మెతుకు ఆనంద్ | గడ్డం ప్రసాద్కుమార్ | పెద్దింటినవీన్కుమార్ | |
| 56 | తాండూరు | పిపి రోహిత్ రెడ్డి | బి. మనోహర్ రెడ్డి | శంకర్ గౌడ్ (జనసేన) | |
| 57 | ముషీరాబాద్ | ముఠాగోపాల్ | అంజన్ కుమార్ | పూసరాజు | ఎం. దశరథ్ (సీపీఎం) |
| 58 | మలక్పేట్ | తీగల అజిత్ రెడ్డి | షేక్ అక్బర్ | ఎస్. సురేందర్ రెడ్డి | మహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల(ఎంఐఎం) |
| 59 | అంబర్పేట | కాలేరు వెంకటేష్ | రోహిణ్ రెడ్డి | కృష్ణ యాదవ్ | |
| 60 | ఖైరతాబాద్ | దానం నాగేందర్ | విజయారెడ్డి | చింతల రాంచంద్రారెడ్డి | |
| 61 | జూబ్లీహిల్స్ | మాగంటి గోపీనాథ్ | అజహరుద్దీన్ | లెంకల దీపక్ రెడ్డి | రాషెద్ ఫరాజుద్దీన్ (ఎంఐఎం) |
| 62 | సనత్ నగర్ | తలసాని శ్రీనివాస్ | కోట నీలిమ | మర్రి శశిధర్ రెడ్డి | |
| 63 | నాంపల్లి | ఆనంద్ కుమార్ | మహ్మద్ ఫిరోజ్ ఖాన్ | రాహుల్ చంద్ర | మహ్మద్ మాజిద్ హుస్సేన్(ఎంఐఎం) |
| 64 | కార్వాన్ | అయిందాల కృష్ణ | మహ్మద్ అల్హాజారీ | టి. అమర్ సింగ్ | కౌసర్ మొహియుద్దీన్ (ఎంఐఎం) |
| 65 | గోషామహల్ | నందకిషోర్ వ్యాస్ | మొగిలి సునీత | రాజాసింగ్ | |
| 66 | చార్మినార్ | సలావుద్దీన్ లోడి | ముజీబ్ ఉల్లా షరీఫ్ | మేఘారాణి | మీర్ జుల్ఫికర్ అలీ (ఎంఐఎం) |
| 67 | చాంద్రాయణ గుట్ట | ఎం సీతారాంరెడ్డి | బోయ నగేష్ | కె. మహేందర్ | అక్బరుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం) |
| 68 | యాకుత్పురా | ఎం సీతారాంరెడ్డి | కె. రాజేందర్ రాజు | వీరేందర్ యాదవ్ | జాఫర్ హుస్సేన్ మేరాజ్ (ఎంఐఎం) |
| 69 | బహదూర్పురా | అలీ బక్రీ | కాలేం బాబా | నరేశ్ కుమార్ | మహ్మద్ ముబీన్ (ఎంఐఎం) |
| 70 | సికింద్రాబాద్ | టి. పద్మారావు | ఆదంసంతోష్కుమార్ | మేకల సారంగపాణి | |
| 71 | కంటోన్మెంట్ (ఎస్సీ) | లాస్య నందిత | జి. వెన్నెల | గణేష్ నారాయణ్ | |
| 72 | కొడంగల్ | పట్నం నరేందర్ | రేవంత్ రెడ్డి | బి. రమేశ్ కుమార్ | |
| 73 | నారాయణపేట | ఎస్ రాజేందర్ రెడ్డి | పర్ణిక చిట్టెం | కేఆర్ పాండురెడ్డి | |
| 74 | మహబూబ్నగర్ | వి శ్రీనివాస్ గౌడ్ | యెన్నం శ్రీనివాస్రెడ్డి | మిథున్ కుమార్ రెడ్డి | |
| 75 | జడ్చర్ల | సి లక్ష్మారెడ్డి | అనిరుధ్ రెడ్డి | చిత్తరంజన్ దాస్ | |
| 76 | దేవరకద్ర | ఆల వెంకటేశ్వర్ | జి. మధుసూధన్ రెడ్డి | కొండా ప్రశాంత్ రెడ్డి | |
| 77 | మక్తల్ | చిట్టెం రామ్మోహన్ | వారిటి శ్రీహరి | జలంధర్ రెడ్డి | |
| 78 | వనపర్తి | ఎస్ నిరంజన్ రెడ్డి | మేఘారెడ్డి | అనుజ్ఞారెడ్డి | |
| 79 | గద్వాల | కృష్ణమోహన్ రెడ్డి | సరిత | బోయ శివ | |
| 80 | అలంపూర్ (ఎస్సీ) | విజయుడు | సంపత్ కుమార్ | మేరమ్మ | |
| 81 | నాగర్ కర్నూల్ | మర్రి జనార్దన్ రెడ్డి | కె. రాకేష్ రెడ్డి | లక్ష్మణ్ గౌడ్ | |
| 82 | అచ్చంపేట (ఎస్సీ) | గువ్వల బాలరాజు | సీహెచ్ వంశీకృష్ణ | సతీష్ మాదిగ | |
| 83 | కల్వకుర్తి | జైపాల్ యాదవ్ | కసిరెడ్డి నారాయణ రెడ్డి | తల్లోజు ఆచారి | |
| 84 | కొల్లాపూర్ | హర్షవర్ధన్ రెడ్డి | జూపల్లి కృష్ణారావు | సుధాకర్ రావు | కన్నె శిరీష (బర్రెలక్క) |
| 85 | షాద్ నగర్ | అంజయ్య యాదవ్ | శంకరయ్య | అందె బాబయ్య | |
| 86 | దేవరకొండ (ఎస్టీ | రవీంద్ర కుమార్ | బాలు నాయక్ | లాలూ నాయక్ | |
| 87 | నాగార్జునసాగర్ | నోముల భగత్ | కె. జై వీర్ రెడ్డి | కంకణాల నివేదిత | |
| 88 | మిర్యాలగూడ | ఎన్ భాస్కరరావు | బత్తుల లక్ష్మారెడ్డి | సాదినేని శ్రీనివాస్ | జూలకంటి రంగారెడ్డి (సీపీఎం) |
| 89 | హుజూర్ నగర్ | సైదిరెడ్డి | ఉత్తమ్ కుమార్ రెడ్డి | చల్లా శ్రీలతారెడ్డి | మల్లు లక్ష్మి (సీపీఎం) |
| 90 | కోదాడ | బొల్లం మల్లయ్య | ఎన్. పద్మావతి రెడ్డి | సతీష్ రెడ్డి (జనసేన) | మట్టిపెల్లి సైదులు (సీపీఎం) |
| 91 | సూర్యాపేట | జగదీశ్ రెడ్డి | రాంరెడ్డి దామోదర్రెడ్డి | వెంకటేశ్వరరావు | |
| 92 | నల్గొండ | భూపాల్ రెడ్డి | కోమటిరెడ్డి వెంకటరెడ్డి | ఎం. శ్రీనివాస్ గౌడ్ | ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి (సీపీఎం) |
| 93 | మునుగోడు | కే ప్రభాకర్ రెడ్డి | కే రాజగోపాల్ రెడ్డి | చల్లమల్ల కృష్ణారెడ్డి | దోనూరి నర్సిరెడ్డి (సీపీఎం) |
| 94 | భువనగిరి | పైళ్ల శేఖర్ రెడ్డి | కుంభం అనీల్కుమార్ | జి. నారాయణరెడ్డి | కొండమడుగు నరసింహ (సీపీఎం) |
| 95 | నకిరేకల్ (ఎస్సీ) | చిరుమర్తి లింగయ్య | వేముల వీరేశం | ఎన్. మొగులయ్య | బొజ్జ చిన వెంకులు (సీపీఎం) |
| 96 | తుంగతుర్తి | గాదరి కిషోర్ కుమార్ | మందుల సామిల్ | రాంచంద్రయ్య | |
| 97 | ఆలేరు | గొంగిడి సునీత | బీర్ల ఐలయ్య | పడాల శ్రీనివాస్ | |
| 98 | జనగాం | పల్లా రాజేశ్వర్ రెడ్డి | కొమ్మూరి ప్రతాపరెడ్డి | దశమంతరెడ్డి | మోకు కనకారెడ్డి (సీపీఎం) |
| 99 | స్టేషన్ఘన్పూర్ (ఎస్సీ) | కడియం శ్రీహరి | సింగపూర్ ఇందిర | విజయరామారావు | |
| 100 | పాలకుర్తి | ఎర్రబెల్లి | యశస్విని | రామ్మోహన్ రెడ్డి | |
| 101 | డోర్నకల్ (ఎస్టీ) | డీఎస్ రెడ్యానాయక్ | జేరామచంద్రునాయక్ | భూక్యా సంగీత | |
| 102 | మహబూబాబాద్(ఎస్టీ) | బానోత్ శంకర్నాయక్ | మురళి నాయక్ | జె. హుస్సేన్ | |
| 103 | నర్సంపేట | పెద్ది సుదర్శన్ రెడ్డి | దొంతి మాధవరెడ్డి | పుల్లారావు (ప్రతాప్) | |
| 104 | పరకాల | చల్లా ధర్మారెడ్డి | రేవూరి ప్రకాష్ రెడ్డి | కాళీ ప్రసాదరావు | |
| 105 | వరంగల్ పశ్చిమ | వినయ్ భాస్కర్ | నాయిని రాజేందర్రెడ్డి | రావు పద్మ | |
| 106 | వరంగల్ తూర్పు | నల్లపునేని నరేందర్ | కొండా సురేఖ | ఎర్రబెల్లి ప్రదీప్ | |
| 107 | వర్ధన్నపేట (ఎస్టీ) | ఆరూరి రమేష్ | కేఆర్ నాగరాజు | కొండేటి శ్రీధర్ | |
| 108 | భూపాలపల్లి | వెంకట రమణారెడ్డి | సత్యనారాయణ రావు | చందుపట్ల కీర్తిరెడ్డి | |
| 109 | ములుగు (ఎస్టీ) | బడే నాగజ్యోతి | అనసూయ ( సీతక్క) | అజ్మీరా ప్రహ్లాద్ | |
| 110 | పినపాక (ఎస్టీ) | రేగా కాంతారావు | పాయం వెంకటేశ్వర్లు | బాలరాజు | |
| 111 | ఇల్లందు (ఎస్టీ) | హరిప్రియ నాయక్ | కోరం కనకయ్య | రవీంద్రనాయక్ | దుగ్గి కృష్ణ (సీపీఎం) |
| 112 | ఖమ్మం | పువ్వాడ అజయ్ | తుమ్మల | రామకృష్ణ (జనసేన) | యర్ర శ్రీకాంత్ (సీపీఎం) |
| 113 | పాలేరు | కందాలఉపేందర్రెడ్డి | పొంగులేటి శ్రీనివాస్ | నున్నా రవికుమార్ | తమ్మినేని వీరభద్రం (సీపీఎం) |
| 114 | మధిర (ఎస్సీ) | లింగాల కమల్ రాజ్ | మల్లు భట్టి విక్రమార్క | విజయరాజు | పాలడుగు భాస్కర్ (సీపీఎం) |
| 115 | వైరా (ఎస్టీ) | బానోతు మదన్ లాల్ | మాలోతు రాందాస్ | సంపత్ నాయక్ | భూక్య వీరభద్రం (సీపీఎం) |
| 116 | సత్తుపల్లి (ఎస్సీ) | సండ్రవెంకటవీరయ్య | మట్టరాగమయి | రామలింగేశ్వర్ రావు | మాచర్ల భారతి (సీపీఎం) |
| 117 | కొత్తగూడెం | వెంకటేశ్వరరావు | సాంబశివరావు (సిపిఐ) | ఎ. సురేందర్ రావు | జలగం వెంకట్రావు (ఫార్వర్డ్ బ్లాక్) |
| 118 | అశ్వరావుపేట (ఎస్టీ) | మెచ్చ నాగేశ్వరరావు | జే ఆదినారాయణ | ఉమాదేవి (జనసేన) | పిట్టల అర్జున్ (సీపీఎం) |
| 119 | భద్రాచలం (ఎస్టీ) | తెల్లం వెంకట్రావు | పొదెం వీరయ్య | కుంజా ధర్మారావు | కారం పుల్లయ్య (సీపీఎం) |

## కృష్ణా జలాల వివాదం

### -డిసెంబర్ 6న కీలక భేటీ

**టీ మీడియా, డిసెంబర్ 2,విజయవాడ:** కృష్ణా జలాల వివాదంపై పరిష్కారం, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ తదితర అంశాలపై ఈనెల 6న ఏపీ , తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ అధికారులతో కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం నిర్వహించనుంది.లి

ఈ అంశాలపై ఢిల్లీ నుండి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ వీడియో శనివారం సమావేశం నిర్వహించారు. కానీ తెలంగాణా సీఎస్ ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని కోరారు. దీంతో ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6వ తేదీన వీడియో సమావేశం నిర్వహించనున్నట్లు దేబశ్రీ ప్రకటించారు. అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని సూచించారు.

నీటి విడుదలకు సంబంధించి ఏపీ ఇచ్చిన ఇండెంటుపై కృష్ణా నది యాజమాన్య బోర్డు ఈనెల 4వ తేదీన సమావేశం నిర్వహించాలని జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ.. కేఆర్ఎంబి చైర్మన్ శివనందన్ కు సూచించారు. నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కోరారు. కృష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణా రాష్ట్రాలకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను



వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీటి విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. 6వతేదీన జరిగే సమావేశంలో ఇందుకు సంబంధించి అన్ని అంశాలను సమావేశం దృష్టికి తీసుకు వస్తామని సీఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు